మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

శనివారం
24 అక్టోబర్ 2026

పేజీలు : 4

@mvaartanews
www.mivaartanews.com

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఘనంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం.

## – జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

**ఖమ్మం అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి:**

జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్వోత్తం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా ఈ ఓటర్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావంతులకు, నిరుద్యోగ యువతకు ఎన్నో సంక్షేమ పథకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో గట్టిగా వినిపించే నాయకుడు సర్వోత్తం రెడ్డి అని ఆయన లాంటి విద్యావంతుడు, ఉద్యమకారుడు గెలిస్తేనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి" అని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు కావాల్సిన అర్హతలు, పత్రాలను ఆయన వివరించారు. 2022 కంటే ముందు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి పట్టభద్రుడు అర్హుడని, డిగ్రీ సర్టిఫికెట్ ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మరియు సెల్ ఫోన్ నంబర్ తో సంజీవరెడ్డి భవన్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, సేవాదళ్ నాయకులు ప్రతి గ్రామంలో, ప్రతి కాలేజీలో, ప్రైవేట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతను కలిసి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డి గెలుపు



కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కోసూరి శ్రీనివాస్, వేల్పుల మురళి, మద్దినేని రమేష్, దామా స్వరూప, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఆసిఫ్, యువజన కాంగ్రెస్ నాయకులు క్రాంతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జయహో రామానుజ' చిత్రంలో శివుడిగా సత్తుపల్లి వాసి బొమ్మ రెడ్డి.

**– దర్శకుడు సాయి వెంకట్ ప్రోత్సాహంతో మరోసారి శివుడి పాత్రలో నటించే అవకాశం.**

**– అక్టోబర్ 24న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో చిత్రం విడుదల.**

**సత్తుపల్లి అక్టోబర్ 23 మీ వార్త టౌన్ రిపోర్టర్:**

కళపై మక్కువనటనపై ఆసక్తి. పట్టుదలతో ముందుకు సాగుతున్న సత్తుపల్లి వాసి బొమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డికి మరోసారి వెండితెరపై శివుడి పాత్రలో నటించే అవకాశం లభించింది. అందరూ ముద్దుగా బొమ్మ రెడ్డి అని పిలుచుకునే ఆయన, ప్రముఖ దర్శకుడు సాయి వెంకట్ తెరకెక్కించిన ఆధ్యాత్మిక చిత్రం 'జయహో రామానుజ'లో శివుడిగా కనిపించనున్నారు. అక్టోబర్ 24న ఐదు భాషల్లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

**శివలింగాపురం నుంచి జయహో రామానుజ వరకు.**

గతంలో శివలింగాపురం చిత్రంలో శివుడి పాత్రలో నటించిన బొమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డి తన నటనతో గుర్తింపు పొందారు. ఆ చిత్రంలో ఆయన పోషించిన శివుడి పాత్రను గమనించిన దర్శకుడు సాయి వెంకట్, ఆయన నటనకు ఆకర్షితులై 'జయహో రామానుజ' చిత్రంలోనూ అదే పాత్రను పోషించే అవకాశం కల్పించారు. ఒక చిత్రంలో పోషించిన పాత్ర మరో చిత్రంలోనూ అవకాశాన్ని తెచ్చిపెట్టడం ఆయన నటనా ప్రయాణంలో ప్రత్యేకంగా నిలిచింది.

ఆధ్యాత్మిక సందేశంతో 'జయహో రామానుజ.

శ్రీ రామానుజాచార్యుల జీవిత చరిత్ర, ఆధ్యాత్మిక భావనలు, మానవీయ విలువలను ప్రతిబింబించేలా దర్శకుడు సాయి వెంకట్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. భక్తి, ఆధ్యాత్మికతతో కూడిన ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. ఈ చిత్ర నిర్మాణంలో దర్శకుడు సాయి వెంకట్ కుమార్తెలు కూడా నిర్మాతలుగా వ్యవహరించడం విశేషం.

సత్తుపల్లి కళాకారుడికి గుర్తింపు రావాలని ఆకాంక్ష. స్థానికంగా ఉంటూ సినిమాల్లో నటించే అవకాశాలను అందిపుచ్చుకుంటున్న బొమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డికి 'జయహో రామానుజ' చిత్రం మరిన్ని అవకాశాలకు



బాటలు వేయాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. స్థానిక కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభకు సరైన ప్రోత్సాహం లభిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆయన ప్రయాణం తెలియజేస్తోంది. సత్తుపల్లి ప్రాంతానికి చెందిన నటుడు ఐదు భాషల్లో విడుదలయ్యే ఆధ్యాత్మిక చిత్రంలో భాగం కావడం స్థానికులకు గర్వకారణంగా నిలుస్తోంది.

# ఓట్ల దొంగ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి.

## – ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన.

సత్తుపల్లి అక్టోబర్ 23 మీ వార్త అర్ సి: సత్తుపల్లి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని, కేంద్ర ప్రభుత్వం ఆయనతో రాజీనామా చేయించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద , నిరసన కార్యక్రమం నిర్వహించి, జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారుఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రజల్లో విశ్వాసం కోల్పోయి, తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేష్ కుమార్ ఇంకా పదవిలో కొనసాగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అవమానకరమని విమర్శించారు. రాష్ట్రపతి జోక్యం చేసుకుని ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--సార్ ) ప్రజల ఓటు హక్కుపై తీవ్ర ప్రభావం చూపుతోందని నాయకులు ఆరోపించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగించబడుతున్నాయన్న ఆందోళనల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు రావడం ఆందోళనకరమని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జ్ఞానేష్ కుమార్‌కు మద్దతుగా నిలవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాతంత్ర శక్తులు నిరసనలు వ్యక్తం చేస్తుంటే, వాటిని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమైన చర్య అని




అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, ఎస్కే వలి, భాస్కర్, మీసాల వెంకట్రావు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, దాట్ల రాంబాబు, మహిళా సంఘం నాయకురాలు పాకలపాటి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పోలియో దినోత్సవం.

**– పోలియో రహిత సమాజమే మన లక్ష్యం, డాక్టర్ డి రామారావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి.**

**ఖమ్మం అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి:**



ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ పోలియో వ్యాధి నివారణపై ప్రజలలో అవగాహన కల్పించాలని, పోలియోవైరస్ వలన వ్యాపిస్తుందని, పోలియో ఒక ప్రమాదకరమైన వ్యాధి అని ఇది ముఖ్యంగా కలుషితమైన ఆహారము నీరు, పోలియో సోకిన వ్యక్తి మలము ద్వారా ఈ వైరస్ బయటకు వస్తుందని,చేతులు సరిగా కడుక్కోకపోవడం వల్ల లేదా పారిశుద్ధ్య లోపాలు ఉన్నప్పుడు ఈ వైరస్ ఆహారము,తాగునీటి ద్వారా ఇతరుల శరీరంలోకి నోటి ద్వారా ప్రవేశిస్తుందని ఇది ప్రధానంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ప్రభావితం చేసి, శాశ్వత పక్షవాతానికి గురిచేస్తుందని పేర్కొనడం జరిగింది. పోలియో వ్యాధిని పూర్తిగా నివారించడానికి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు జాతీయ వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్ ప్రకారం పోలియో చుక్కలు, పోలియో టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమైనదని పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భారతదేశంలో 2011 నుంచి ఇంతవరకు ఒక్క పోలియోకేస్ కూడా నమోదు కాలేదని అలాగే తెలంగాణ రాష్ట్రంలో 2007 సంవత్సరం తర్వాత నుంచి ఇంతవరకు ఒక కేసు పోలియో పాజిటివ్ నమోదు కాలేదని, పోలియోపై అపోహలను నమ్మకుండా ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాలని తెలియపరిచారు.

## మీ ప్రమాణం ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరి.

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు.**



**ఖమ్మం అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి:**

జిల్లా కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో ఆఫీస్ సిబ్బందితో మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీప్రమాణం ఫేషియల్ యాప్ ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఆదేశానుసారం, ప్రతి ఒక్కరూ మీ ప్రమాణం అటెండెన్స్ వేయాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆదేశించడం జరిగింది. జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది తో మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పని చేసే సిబ్బంది, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది ప్రతి ఒక్కరూ 9 గంటలకు ఇన్, 4 గంటలకు సాయంత్రం అవుట్ అటెండెన్స్ ని మీ ప్రమాణం యాప్ లో వేయాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా ఆఫీస్ సిబ్బంది ఉదయం 10:00 గంటలకు ఇన్ సాయంత్రం 5 గంటలకు మీ ప్రమాణం యాప్ లో అవుట్ అటెండెన్స్ వేయాలని ఆదేశించడం జరిగింది. ప్రతిరోజు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు, ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు కూడా అటెండెన్స్ వేస్తూ, సిబ్బంది యొక్క అటెండెన్స్ ని ప్రతిరోజు మానిటర్ చేయాలని కోరడం జరిగింది. మీ ప్రమాణంలో అటెండెన్స్ వేయలేని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోబడతాయని ఆదేశించడం జరిగింది.

## జనగణన-2027 ఫేజ్-2 శిక్షణా కార్యక్రమం.

**– ఖమ్మం డిపిఆర్సి భవనంలో శిక్షణ.**





**ఖమ్మం అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం లో జనగణన-2027 ప్రక్రియలో భాగంగా జిల్లా పంచాయతీ రీసోర్స్ సెంటర్ డి పి ఆర్ సి భవనం నందు జిల్లా స్థాయి,డివిజన్ స్థాయి ఛార్జ్ స్థాయి అధికారులకు రెండు రోజులు నిర్వహించిన ఫేజ్-2 శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రాబోయే ఫిబ్రవరి 2027 లో జరగనున్న జనగణన క్షేత్రస్థాయి విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా తరగతులకు హైదరాబాద్‌లోని సెన్సస్ డైరెక్టరేట్ కార్యాలయం నుండి విచ్చేసిన సెన్సస్ అధికారులు హిమవర్ష, రాజు, ముఖ్య శిక్షకులుగా హాజరయ్యారు. జిల్లా పరిధిలోని జిల్లా స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు ఛార్జ్ స్థాయి అధికారులకు, వారు జనగణన విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ దివాకర టి యస్ మాట్లాడుతూ జనగణన-2027 ప్రక్రియ దేశ ప్రగతికి, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. ఫిబ్రవరి 2027 లో జరిగే జనగణన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సేకరించాల్సిన వివరాలు, ఫారాల నమోదు, మొబైల్ యాప్, పోర్టల్ వినియోగం, చార్జ్ రిజిస్టర్ల నిర్వహణ తదితర సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కా ప్రణాళికతో, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏవైనా సందేహాలుంటే ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రణాళిక విభాగ అధికారులు, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు ఛార్జ్ స్థాయి అధికారులకు, పాల్గొన్నారు.

## ఖమ్మంలో బియ్యం దుకాణాల్లో పౌరసరఫరాల శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు.

– జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్.





ఖమ్మం అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి:

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్, చర్చి కాంపౌండ్, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో ఉన్న బియ్యం వ్యాపారుల దుకాణాల్లో డిప్యూటీ తహశీల్దార్లతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ తెలిపారు. తనిఖీల్లో భాగంగా, వ్యాపారులు సూర్యాపేట, కరీంనగర్ జిల్లాల నుండి కొనుగోలు చేసిన బియ్యానికి సంబంధించిన బిల్లులు, వే బిల్లులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం ప్రతి దుకాణం ప్రధాన ద్వారం వద్ద అందుబాటులో ఉన్న బియ్యం నిల్వల పరిమాణం, వాటి ధరల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని వ్యాపారులను ఆదేశించారు. బియ్యాన్ని అధిక ధరలకు విక్రయించడం గానీ, మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించడం గానీ చేయరాదని జిల్లా పౌరసరఫరాల అధికారి స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించే వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కామేపల్లి లో తల్లి తేరు ప్రదక్షణ





కామేపల్లి అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి:

కామేపల్లి లో తల్లి తేరు ప్రదక్షణ కార్యక్రమాన్ని గురువారం రాత్రి క్రైస్తవ సో దరులు అత్యంత భక్తిశ్రద్ధల తో నిర్వహించారు. కారేపల్లి విచారణ గురువులు ఫాదర్ జి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యం లో ఆర్ సి ఎం చర్చి సంఘస్తులు ఉపదేశకులు శీలపాక వీరభద్రం సారధ్యం లో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పరిశుద్ధ మరియమ్మ స్వరూపంతో తేరు ప్రదక్షణ నిర్వహించారు. ప్రదక్షణలో క్రైస్తవ సోదరులు మరియ తల్లి పాటలు పాడుతూ కోలాట ప్రదర్శన నిర్వహించారు. మహిళలు,బాలికలు, చిన్నారులు ప్రదర్శించిన కోలాట నృత్యం అందరినీ ఎంతగానో అలరించింది. అనంతరం ఆర్.సి.యం చర్చిలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. తల్లి తేరు ప్రదక్షణ విశిష్టతను వివరించి సందేశాన్ని ఫాదర్ జి.ప్రవీణ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు వీరభద్రం, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టబద్రులు చూపు బీజేపీ వైపు

## బిజెపి మండల అధ్యక్షుడు: పాగర్తి సుధాకర్.



నేలకొండపల్లి అక్టోబర్ 23 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం చెర్వుమాదారం గ్రామం లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు బీజేపీ కి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, అర్హత కల్గిన ప్రతిఒక్కరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని మండలం లోని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల కార్యక్రమ కన్వీనర్ మల్లెబోయిన గోవిందరావు నాయకులు కార్యక్రమం మండల కో కన్వీనర్ సయ్యద్ మోహినుద్దీన్, సూరెపల్లి జ్ఞానరత్నం, నాయకులు కొండా హర్షవర్ధన్,గెల్లా చక్రపాణి, ఏపూరి సత్యనారాయణ మండల సోషల్ మీడియా కన్వీనర్ కందరబోయిన గోపి, గెల్లా గిరి తదితరులు పాల్గొన్నారు.

## కరిగిపోతున్న విదేశీ నిల్వలు

**మరో 5 బిలియన్ డాలర్లు తరిగిపోయి 721 బిలియన్ డాలర్లకు..**



**ముంబై :** విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. ఈ నెల 16తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 5.011 బిలియన్ డాలర్లు తరిగిపోయి 721.016 బిలియన్ డాలర్లకు పడిపోయినట్టు రిజర్వుబ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 8.578 బిలియన్ డాలర్లు తగ్గి 726.027 బిలియన్ డాలర్లకు పడిపోయిన విషయం తెలిసిందే.

# రక్తదానం మహాదానం.. ప్రాణదాతలుగా నిలుద్దాం.





– 15వ పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా రక్తదాన శిబిరం.

– ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడటమే అసలైన మానవత్వం: కమాండెంట్ ఎన్. పెద్దబాబు.

సత్తుపల్లి అక్టోబర్ 23 మీ వార్త ఆర్ సి:

రక్తదానం ప్రాణదానంతో సమానమని, మనం ఇచ్చే రక్తం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు పేర్కొన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే--2026 దినోత్సవాల్లో భాగంగా సత్తుపల్లి బి. గంగారంలోని 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్‌లో అధికారుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉత్సాహంగా రక్తదానం చేసి తమ సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ ఎన్. పెద్దబాబు మాట్లాడుతూ.. అన్ని దానాల్లోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణకు అంకితమయ్యే పోలీసులు, రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవసరంలో ఉన్నవారికి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలవడమే నిజమైన మానవత్వమని తెలిపారు. విధి నిర్వహణలోనే కాదు.. సేవలోనూ ముందుంటామని బెటాలియన్ అధికారులు, సిబ్బంది ఈ రక్తదాన శిబిరం ద్వారా చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ బి. వినాయకరావు, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (సీహెచ్‌సీ) వైద్యాధికారి పి. స్రవంతి, వైద్య సిబ్బంది, బెటాలియన్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేయాలి

– ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

– చర్లలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

చర్ల అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి:

దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బందెల చంటి డిమాండ్ చేశారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, గిరిజన సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా బందెల చంటి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 13.45 కోట్ల మంది ఓటర్ల పేర్లను అన్యాయంగా తొలగించారని విమర్శించారు. దేశంలో 13 కోట్లకు పైగా ఓట్లు, తెలంగాణ రాష్ట్రంలో 90 లక్షల ఓట్లు తొలగించారనే అంశాన్ని ప్రస్తావిస్తూ, తొలగించిన ఓట్లన్నింటినీ తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు.

**వలస వెళ్లినంత మాత్రాన ఓటు హక్కు తొలగించడం అన్యాయం.**

దళితులు, బడుగు బలహీన వర్గాలు, పేదలు ఉపాధి కోసం గ్రామాల నుంచి పట్టణాలకు వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారని బందెల చంటి తెలిపారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన ప్రజలు తమ స్వగ్రామాల్లో అందుబాటులో లేరనే కారణంతో వారి ఓట్లను తొలగించడం సరైన విధానం కాదన్నారు. వలస వెళ్లినంత మాత్రాన పౌరుల ఓటు హక్కును తొలగించే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఓటు హక్కును కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తిరిగి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని కోరారు.

**రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలి.**

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేలా, పేదలు, అట్టడుగు వర్గాల ప్రజలు ఓటు హక్కును కోల్పోయేలా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని,



అర్హులైన పౌరుల ఓట్లను తొలగించే చర్యలను ప్రజలు సహించరని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేయాలని, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, రైతు సంఘం మండల నాయకులు నల్లగట్ల నర్సింహామూర్తి, బీమగోని నవీన్ కుమార్, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కారం నరేష్, శ్యామల చంద్రం, శ్యామల కాంతయ్య, వెంకటలక్ష్మి, బుటారి నాగరత్నం, రాజమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల సందర్భంగా

# విద్యార్థి నిలయానికి నిత్యావసర సరుకుల వితరణ

– క్రమశిక్షణతో చదివి జీవితంలో స్థిరపడాలి.. విద్యార్థులకు షేక్ అహ్మద్ సూచన

చర్ల, అక్టోబర్ 23 మీ వార్తా ప్రతినిధి

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని పెద్దమిడిసిలేరు గ్రామానికి చెందిన అటవీశాఖ ఉద్యోగి షేక్ అహ్మద్ సూచించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయానికి 50 కిలోల బియ్యంతో పాటు సన్‌ఫ్లవర్ నూనె, చింతపండు, కందిపప్పు, స్వీట్లు, ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో షేక్ అహ్మద్ మాట్లాడుతూ.. ఆదివాసీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం వసతిగృహాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి మళ్లించకుండా చదువుపైనే శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్య ద్వారానే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని, చదువుకొని ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థితిలో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

గిరిజన విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న విద్యార్థి నిలయానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు.

**దాతల సహకారం మరువలేనిది**

విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుకు, వసతిగృహ నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వాల నుంచి ఎలాంటి ఆదాయం సమకూరకపోవడంతో కేవలం దాతల సహకారంతోనే సంస్థను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సంస్థ నిర్వహణకు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. దాతల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యార్థులు బాగా చదివి జీవితంలో స్థిరపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కొమరం భీం విద్యార్థి నిలయ కమిటీ ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, మజ్జారి ప్రశాంత్ పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు

– టెండర్ ప్రక్రియ అనంతరం నిర్మాణ పనులు

కారేపల్లి అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి





మండల పరిధిలోని మాదారం పరిసర ప్రాంతాల గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా లో వోల్టేజ్ సమస్యతోపాటు తరచుగా విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుండడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు గ్రామస్తుల ఇక్కట్లు సబ్ స్టేషన్ నిర్మాణంతో తొలగనున్నాయి.సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. గ్రామ సమీపంలో గల వైకుంఠధామ సమీపంలో స్థలాన్ని చదును చేశారు. దీనికి సంబంధించి విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు డి ఈ ఏడీలు పరిశీలించారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు అయితే నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. మూడు కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయనున్నారు. దీనికి సంబంధించి సబ్ స్టేషన్ స్థలంలో మరం పోయడంతోపాటు రహదారి మార్గాన్ని ఏర్పాటు చేశారు. సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు సంబంధించి జిల్లాకు చెందిన ఎంపీ తో పాటు ఇరువురు మంత్రులు స్థానిక శాసనసభ్యులు సమక్షంలో 20 లక్షల రూపాయల సీసీ రోడ్లు 20 లక్షల తో డ్రైనేజీ 20 లక్షలతో స్త్రీ శక్తి భవనాల కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.. అన్ని రాజకీయ పార్టీల సహకారంతో రాజకీయాలకతీతంగా పంచాయితీలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తూ వైరా శాసనసభ్యులు సహాయ సహకారాలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామాభివృద్ధిలో వివిధ పార్టీల సహాయ సహకారాలు అందించడం వారి కృషి మరువలేనిది అన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని మాదారం గ్రామానికి మరింత అభివృద్ధి చేసి ఉత్తమ పంచాయతీగా ఏర్పాటు దిశగా కృషి చేస్తానని సర్పంచ్ తెలియజేశారు.

# డాక్టర్ రాజేష్ బదిలీని రద్దు చేయాలి

- నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, రోగుల నిరసన

నేలకొండపల్లి అక్టోబర్:23 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ రాజేష్‌ను బదిలీ చేయడంపై స్థానికంగా నిరసన వ్యక్తమైంది. ఆయన బదిలీని వెంటనే రద్దు చేసి, తిరిగి నేలకొండపల్లి ఆసుపత్రిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆసుపత్రి ఎదుట వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు, రోగులు ఆందోళన చేపట్టారు. డాక్టర్ రాజేష్ కొంతకాలంగా నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రోగులకు అందుబాటులో ఉంటూ,అత్యవసర సమయాల్లోనూ వైద్య సేవలందిస్తున్నారని ఆందోళనకారులు పేర్కొన్నారు.స్థానిక ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్యుడిని అకస్మాత్తుగా బదిలీ చేయడం వల్ల రోగులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలు పేద ప్రజలకు ఎంతో కీలకమని,అలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వైద్యుడిని బదిలీ చేయడం సమంజసం కాదని నిరసనకారులు అభిప్రాయపడ్డారు. డాక్టర్ రాజేష్ సేవలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఆయనను ఇక్కడే కొనసాగించడం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. సంబంధిత అధికారులు ఈ విషయంపై స్పందించి, డాక్టర్ రాజేష్ బదిలీ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని వారు కోరారు.ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని బదిలీని వెంటనే రద్దు చేసి,ఆయనను నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.



# అపరాల పంటల సాగుకు రైతులు ప్రాధాన్యమివ్వాలి

- నేల పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం ఎంతో ముఖ్యం
- కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజేష్

నేలకొండపల్లి అక్టోబర్:23 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి: ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి పంటకు బదులుగా అపరాల పంటల సాగుపై దృష్టి సారించాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజేష్ సూచించారు.నేల పరిరక్షణతో పాటు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవడం ద్వారా వ్యవసాయంలో స్థిరమైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.

నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో శుక్రవారం కృషి బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేల సారాన్ని కాపాడేందుకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలని,ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు.

వరి పంటకు ప్రత్యామ్నాయంగా అపరాల పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.నేల పరిరక్షణ,ప్రకృతి వ్యవసాయం,నీటి వనరుల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ వాణి, మండల వ్యవసాయ అధికారి ఎం.రాధా, ఆయిల్‌ఫెడ్ ప్రతినిధి సాయినారాయణ, సర్పంచ్ దండా రంగయ్య,ఉప సర్పంచ్ రాసాల నవీన్,వ్యవసాయ విస్తరణ అధికారులు దాత్రి,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.




# ఎల్‌నినో ప్రభావంతో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం

- డ్రిప్, బోరు నీటి వసతి ఉన్న రైతులు ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించాలి
- జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్

కామేపల్లి, అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి :

ఎల్‌నినో ప్రభావంతో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్,వైరా డివిజన్ ఉద్యాన అధికారి ఆకుల వేణు కోరారు.కామేపల్లి మండలం గోవిందప్రాల, పొన్నెకల్లు,గ్రామాల్లో వారు మిరప,కూరగాయల తోటలను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని అన్నారు.డ్రిప్ (బిందు సేద్యం), బోరు నీటి వసతి ఉన్న రైతులు నీటి లభ్యత, నేల స్వభావం, సాగు ఖర్చులను పరిగణనలోకి తీసుకొని కూరగాయలు, పండ్లు, పూల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.బిందు సేద్యం ద్వారా నీటిని మొక్కల వేర్లకు నేరుగా అందించి నీటి వృథాను తగ్గించవచ్చని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక, నీటి యాజమాన్య పద్ధతులపై రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.ఉద్యాన పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించు కోవడం ద్వారా రైతులు మెరుగైన దిగుబడులు సాధించి ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ క్షేత్ర పర్యటనలో డ్రిప్ కంపెనీ ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.



# కరకగూడెం, ఏడుళ్ల బయ్యారం, మణుగూరు పోలీస్ స్టేషన్లను సందర్శించి తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

- నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి అని అధికారులకు ఆదేశాలులి
- ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలి

కరకగూడెం అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కరకగూడెం పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, కార్యాలయ నిర్వహణ, రికార్డులు, స్టేషన్ ప్రాపర్టీ, ఆయుధాల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణతో పాటు సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. విధి నిర్వహణకు అవసరమైన కిట్ ఆర్టికల్స్‌ను సక్రమంగా నిర్వహించుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తుల పురోగతి, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై తక్షణమే స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లోని ఆయుధాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ సక్రమంగా నిర్వహించాలని, స్టేషన్ ప్రాపర్టీకి సంబంధించిన రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ వాటి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విధుల నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పనితీరును కనబరచాలని సూచించారు.

సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి తదితర సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని, ప్రతి ఒక్కరూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జూదం, కోడిపందాలు, పేకాట, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం ఏడుళ్ల బయ్యారం, మణుగూరు పోలీస్ స్టేషన్లను సందర్శించి, అక్కడ నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, సిఐ నాగబాబు, ఎస్సై పి.వి.ఎన్. రావు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తపాలా శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్‌పీఎల్ఐ ద్వారా రూ. 3.95 లక్షల మరణ బీమా చెక్కు అందజేత




నేలకొండపల్లి అక్టోబర్:23 మీ వార్త ఆర్ సి



**నేలకొండపల్లి:** గ్రామీణ ప్రాంతాల ప్రజలు తపాలా శాఖ అందిస్తున్న వివిధ సేవలు,బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం సౌత్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాస్ సూచించారు. నేలకొండపల్లి సబ్ పోస్టాఫీసులో సబ్ పోస్ట్‌మాస్టర్ జి. కృష్ణయ్య ఆధ్వర్యంలో డీసీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి. శ్రీనివాస్,రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్‌పీఎల్ఐ) పథకం కింద మంజూరైన రూ. 3,95,000 మరణ బీమా క్లెయిమ్ మొత్తాన్ని నామినీ వాకదాని ఇందిరకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ,తపాలా శాఖ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న వివిధ పొదుపు పథకాలు,బీమా సదుపాయాలు,ఇతర సేవల గురించి బీపీఎంలు, ఏబీపీఎంలకు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని,ప్రభుత్వ సేవలు మరింత మందికి చేరేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా సబ్ పోస్టాఫీసు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ కనకాచారి,మెయిల్ ఓవర్సీర్ ఎం.లక్ష్మణ్, పోస్టుమ్యాన్ ఉపేందర్ రెడ్డి,బీపీఎంలు, ఏబీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రామవరంయూ,పీ,హెచ్,సీ,లో వాషింగ్ మిషన్ వితరణ కార్యక్రమం

- దాతృతాభావంతో తాటిపల్లి ట్రస్ట్



కొత్తగూడెం అక్టోబర్ 23 మీ వార్త ఆర్ సి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)లో ప్రవాహ్ ఫౌండేషన్ అమెరికా వారి సౌజన్యంతో ప్రముఖ వ్యాపారవేత్త తాటిపల్లి సేవా ట్రస్ట్ అధ్యక్షులు శంకర్ బాబు మనుమరాలు అవ్యక్త గేల్లా గార్ల సౌజన్యంతో రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు హాస్పటల్ పేషెంట్లు అవసరార్థం వాషింగ్ మెషిన్ ని వితరణగా ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో డాక్టర్ నవజ్యోతి, నర్సింగ్ ఆఫీసర్ శంకరమ్మ, సిపిఐ పార్టీ నాయకులు కంచర్ల జమలయ్య,పాటీ మోహన్రావు, జమ అయితే ఇస్లాం హింద్ అధ్యక్షులు భాషిత్, ముస్తఫా, ఫార్మసీ ఆఫీసర్ దిలీప్, ల్యాబ్ టెక్నీషియన్ స్పందన, ఏఎన్ఎంలు పద్మ, రాజేశ్వరి, కవిత, శ్రీలక్ష్మి, తార, వాచ్‌మెన్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో నల్లమల అక్షిత మృతి పట్ల సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ దిగ్భ్రాంతి.



ఖమ్మం, అక్టోబర్ 23,మీ వార్త ప్రతినిధి.

ఖమ్మం నగరంలోని మమతా రోడ్డులో 11వ డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న నల్లమల ఆనంద్ కుమార్తె నల్లమల అక్షిత అమెరికాలో ఎంఎస్ ఉన్నత విద్యను అభ్యసిస్తూ అక్కడే నివసిస్తున్నారు. ఈ క్రమంలో గుండెపోటుతో అక్షిత మృతి చెందిన విషయం తెలుసుకున్న ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అనంతరం మమతా రోడ్డులోని నల్లమల ఆనంద్ నివాసానికి వెళ్లి, అక్షిత తల్లిదండ్రులను పరామర్శించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అక్షిత ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, అక్షిత మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావూరి సాయిదుబాబు, గజ్జల వెంకన్న, పుచ్చకాయల వీరభద్రం, కమతం రామకృష్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని అధిగమించి పీజీ మెడికల్‌లో
## రాణించిన డాక్టర్ రూత్ జాన్ పాల్.

ఖమ్మం, అక్టోబర్ 23,మీ వార్త ప్రతినిధి.



ఖమ్మం నగరంలోని రమణగుట్ట మురికివాడకు చెందిన కొయ్యల రూత్ జాన్ పాల్ పేదరికాన్ని అధిగమించి వైద్య విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆమెఎన్నోకష్ట నష్టాలు, అవమానాలను ఎదుర్కొంటూ చదువే లక్ష్యంగా ముందుకు సాగారు.తల్లి దండ్రుల దగ్గర ఉంటూ హైస్కూల్,ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన అనంతరం వైద్య విద్యపై ఉన్న ఆసక్తితో ఖమ్మంకు చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ కేవీ కృష్ణారావు తదితరుల సహకారంతో హైదరాబాద్‌లో ఎంసెట్ కోచింగ్ తీసుకున్నారు. అనంతరం ఎంబీబీఎస్ పూర్తిచేసి,హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ విభాగంలో పీజీ వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి తన ప్రతిభను చాటుకున్నారు.పేదరికం తన లక్ష్యానికి అడ్డుకాదని నిరూపించిన డాక్టర్ రూత్ జాన్పాల్‌ను పలువురు అభినందించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచి సమాజ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

## రాజకీయంగా బీసీలకు
## సముచిత స్థానాలు కల్పించాలి.

– జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి.

ఖమ్మం, అక్టోబర్ 23,మీ వార్త ప్రతినిధి.




ఖమ్మం లోజాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారిని, మర్యాదపూర్వకంగా కలవడానికి తన ఆఫీసుకి వచ్చినటువంటి టీపీసీసీ అధికార ప్రతినిధి,డాక్టర్ లోకేష్ యాదవ్ ని శాలువాతో సత్కరించి ఆయనతో బీసీ సంఘాల గురించి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల గురించి సుదీర్ఘంగా చర్చించారు, ఈ సందర్భంగా మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 60 శాతం ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు కేవలం జండాలు మోసి జేజేలు కొట్టి ఓట్లు వేసే యంత్రాలు గానే చూస్తున్నారు, కానీ రాజకీయంగా అవకాశాలు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక కాంగ్రెస్ పార్టీలో చట్టసభలలో అసలు ప్రాతినిధ్యమైన లేకపోవడం బీసీలను అవమానపరచడమే సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకుని పనిచేసే డాక్టర్ లోకేష్ యాదవ్ లాంటి వాళ్లకు కూడా అవకాశం ఇవ్వకపోవడం చాలా బాధాకరమని, ఇకనైనా అన్ని రాజకీయ పార్టీలు బీసీలను గుర్తించాలని లేనిపక్షంలో రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెబుదామని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వాకదాని శ్రీనివాస్, బట్టు వంశీ, ఒకదాని వినయ్, వడ్డెపూడి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి పనులు

**సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలి**

**ములుగు :** గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ శాఖాధికారి వికాస్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాలలో సోలార్ లైట్ల ఏర్పాటు, బోర్ల తవ్వకం, రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ శాఖ అనుమతులపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి అనుమతుల కోసం పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## హుస్నాబాద్ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం:

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన హుస్నాబాద్ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని సతీష్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ అరాచకాలకు తావులేదు
## రౌడీ షీటర్ల కదలికలపై గట్టి నిఘా ?
## పామర్రులో జిల్లా ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు హెచ్చరిక!

**పామర్రు:** స్థానిక సంస్థల (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల నామినేషన్ల గడువు నేటి శుక్రవారం సాయంత్రంతో ముగియనున్న నేపథ్యంలో.. పామర్రు నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ జర్నలిస్టు అడిగిన పదునైన ప్రశ్నలకు ఎస్పీ ముక్కుసూటిగా సమాధానమిస్తూ అసాంఘిక శక్తులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

**ఉపసంహరణ రోజు త్రిశూల వ్యూహం ఫోర్స్ మోహరింపు:**

ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన నామినేషన్ల ఉపసంహరణ రోజున ఆర్వో కార్యాలయాల పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ గారు

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**– టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు**

కామేపల్లి, అక్టోబర్ 23 మీ వార్త ప్రతినిధి :





దఖమ్మం వైద్య,ఆరోగ్య శాఖలో గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల పోరాటానికి టీఎన్జీవోస్ యూనియన్ సంపూర్ణ మద్దతును ప్రకటించింది.అందులో భాగంగా శుక్రవారం ఖమ్మం ధర్నా చౌక్ వద్ద సమ్మె శిబి రాన్ని టీఎన్జీవోస్ యూనియ న్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్.ఎస్.జైపాల్ విజయ్ కుమార్,జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు గత 11 రోజులుగా తమ హక్కుల సాధన కోసం నిరసన తెలుపుతున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించకపో వడం బాధాకరమన్నారు. ప్రాణాలను లెక్కచేయకుం డా కరోనా వంటి క్లిష్ట పరిస్థి తుల్లోనూ సేవలందించిన ఈ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నా రు.ఎన్.హెచ్.ఎం ఉద్యోగు లు లేవనెత్తిన డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని వారి సమస్యల ను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో ఆయుష్ ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారా వు" కదలిరండి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల్లారా... సంఘ టితమై సాధించుకుందాం " అంటూ ఆలపించిన గేయం ఆయుష్ శాఖ ఉద్యోగుల ను, ఎన్ హెచ్ ఎం పథకం లో పని చేస్తున్న వివిధ శాఖ ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకుంది.ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డాక్టర్ వెంకట్ లాల్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ బి. శ్రీనివాస్,క్యాతే ల్యాబ్ టెక్నీషియన్ అశోక్ కొత్తపల్లి కృష్ణారావు ను అభినందించారు.

# 6కరీంనగర్‌ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి




**కరీంనగర్ :** విద్యార్థులు, యువత భవిష్యత్తును మత్తు పదార్థాలు ఛిద్రం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, నిరంతర నిఘా, విస్తృత తనిఖీలు, అవగాహన కార్యక్రమాలతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, వినియోగంపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, డీఆర్వో స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసులు, నిర్వహించిన తనిఖీలు, మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ సమీక్షించారు.

**యువత భవిష్యత్తుకు మత్తు పదార్థాలు ముప్పు:**

డ్రగ్స్‌కు అలవాటుపడితే ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా ఆలోచనా శక్తి క్షీణించి, వ్యక్తిగత జీవితం, కుటుంబం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాల ఆకర్షణకు లోనుకాకుండా విద్యాసంస్థల స్థాయి నుంచే నిరంతర అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్పరిణామాలను వివరించాలన్నారు. విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు సమావేశంలో వివరించారు.

**సరఫరాదారులపై నిరంతర నిఘా:**

డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులు, విక్రయదారులు, వినియోగదారులను గుర్తించేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంస్థలు, మెడికల్ షాపులు, బస్టాండ్ల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి మత్తు పదార్థాలు చేరకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం సేకరించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**చాక్లెట్ల రూపంలో గంజాయి.. అప్రమత్తంగా ఉండాలి:**

సాధారణ చాక్లెట్ల ముసుగులో గంజాయి చాక్లెట్లను విక్రయించే ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఇటీవల కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద బీహార్ కార్మికులకు అందించేందుకు తీసుకొచ్చిన 168 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ దుర్గాభవాని వివరించారు. ఈ కేసు వివరాలను కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు తెలియజేశారు. చాక్లెట్ల పేరుతో గంజాయి విక్రయించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. పిల్లలు, యువతకు తెలియకుండా ఇలాంటి మత్తు పదార్థాలు చేరే ప్రమాదం ఉన్నందున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మత్తు పదార్థాల విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని అధికారులు కోరారు.

**బాధితులకు చికిత్స, కౌన్సెలింగ్:**

మత్తు పదార్థాలకు బానిసైన వారిని గుర్తించి, వారిని నేరస్థులుగా చూడకుండా అవసరమైన వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అడిక్షన్ సెంటర్లు, పునరావాస కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించడంతో పాటు, ఇప్పటికే వాటికి బానిసైన వారు సాధారణ జీవనంలోకి తిరిగి వచ్చేలా సహకరించాలని సూచించారు.డ్రగ్స్ రహిత కరీంనగర్ లక్ష్యాన్ని సాధించేందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యా, వైద్య ఆరోగ్యశాఖలతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాలు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేసి, మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

# మూడేండ్లయినా ముచ్చట లేదు..

## ఊసే లేని హనుమకొండ కొత్త బస్ స్టేషన్ నిర్మాణం



**హనుమకొండ, :** వరంగల్ రెండో రాజధాని అని మంత్రులు పదేపదే చెబుతున్న ప్రకటనలకు, అభివృ ద్ధిలో ప్రభుత్వ తీరుకు పొంతన కుదరడం లేదు. రవాణాలో కీలకమైన హనుమకొండ బస్ స్టేషన్ కొత్త భవనం నిర్మాణంలో కాంగ్రెస్ సర్కారు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నది. ప్రతి రోజూ 3 లక్షల మంది రాకపోకలు సాగించే ఈ బస్టాండ్ కొత్త భవన నిర్మాణాన్ని పట్టించుకోవడంలేదు. అధికారంలోకి వచ్చి మూడేండ్లు పూర్తవుతున్నా ఒక్క ఇటుకైనా పెట్టలేదు. దీని నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.83 కోట్లు మంజూరు చేసింది. 2023 అక్టో బర్లో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు మొదలు కాలేదు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మూడేండ్లు పూర్తవుతున్నా దాని ముచ్చటే మరిచింది. పట్టించుకోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు: ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పట్టించుకోకపో వడంతో హనుమకొండ బస్టేషన్ కొత్త భవన నిర్మాణ పనులు మొదలు కావడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన పనులను పూర్తి చేసే విషయంలోనూ కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తు న్నది. అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు లేదు. పాత పనులను పూర్తి చేసేందుకు మంజూరైన నిధులను విడుదల చేయడం లేదు. లక్షల మంది ప్రయాణికులతో కిక్కిరిసిపోయే హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుతం దయనీయంగా ఉన్నది. ఎలాంటి వసతులు లేక ప్రయాణికులు ఇబ్బంది. పడుతున్నారు. మహిళా ప్రయాణికులు అవస్థలు చెప్పలేని విధంగా ఉన్నా యి. టాయిలెట్స్ వసతి లేదు. తాగునీరు అసలే ఉండడంలేదు. పండుగ సమయాల్లో రోజువారీ కంటే రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులు వస్తుం టారు. బస్సుల కోసం నిల్చునేందుకు వారికి స్థలం సరిపోవడం లేదు. శిథి లావస్థలో ఉన్న ప్రస్తుత భవనానికి మరమ్మతులు చేసినా ఉపయోగం ఉండ దని, కొత్తది నిర్మిస్తేనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అధికారులు చెబుతున్నారు. వాటి నిర్మాణ పనులు అస్సలు మొదలు కావడంలేదు. రద్దీ ఫుల్.. వసతులు నిల్: హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుత భవనం 1974లో ప్రారంభ మైంది. 16 ఎకరాల విస్తీర్ణం ఉన్నా భవనం చిన్నగా ఉండడంతో రద్దీకి అనుగుణంగా వసతులు లేవు. 1990లో మరో కొత్త భవనాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ప్రయాణికులు వేల రెట్లు, వందల బస్సులు పెరి గాయి. పార్కింగ్ సౌకర్యం లేదు. ప్రస్తుత భవనం పెచ్చు లూడి శిథిలావస్థలో ఉన్నది. ఇక్కడి నుంచి ప్రతి రోజూ 1500 బస్సులు వేల సర్వీసులతో 3 లక్షల మంది ప్రయాణిస్తుంటారు. పండుగ సీజన్లు? సోమవారం, శనివా రాల్లో 350 బస్సులు నడుస్తున్నాయి. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నది. వరంగల్–హైదరా బాద్ రూట్లో బస్సులు సరిపోకపోవడంతో వందల ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులు వెళ్తుంటారు. రద్దీ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతు లతో బస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.85 కోట్లు మంజూరు చేసింది. స్మార్ట్ సిటీలో భాగంగా హనుమకొండ బస్టాండు కొత్త భవనం నిర్మించేలా ఆర్టీసీ ప్రతి పాదనలు సిద్ధం చేసింది. ఆ తర్వాత దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింది. కొత్త భవన నిర్మాణ పనులను పట్టించుకోవడం లేదు. వసతుల లేమితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.